## పాఠము - 50

# (అల్లాహ్ సంతానం ప్రసాదించినప్పుడు షిర్క్‌కు పాల్పడుట)

ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ విధముగా ఉపదేశించెను:

فَلَمَّآ اٰتٰىهُمَا صَالِحًا جَعَلَا لَهٗ شُرَكَآءَ فِيْمَآ اٰتٰىهُمَا ۚ فَتَعٰلَى اللّٰهُ عَمَّا يُشْرِكُوْنَ ﴿١٩٠﴾
اَيُشْرِكُوْنَ مَا لَا يَخْلُقُ شَيْـًٔا وَّهُمْ يُخْلَقُوْنَ ﴿١٩١﴾

**"అప్పుడు అల్లాహ్ వారికి చక్కని పవిత్రమైన సంతానము ప్రసాదించెను. కాని వారు ఆయన ప్రసాదించిన ఈ కానుకలో ఇతరులను సాటి కల్పించారు. వారు చేసే ఈ షిర్క్ పనులకు అల్లాహ్ అతీతుడు, ఉన్నతుడూను."**

**ఏమిటీ, ఏ వస్తువునూ సృష్టించలేని వారినీ, వారే స్వయంగా ఒకరి చేత సృష్టించబడిన వారిని వీళ్ళు (అల్లాహ్‌కు) భాగస్వాములుగా నిలబెడుతున్నారా?**

ఇబ్నె హాజం రహమతుల్లా అలై ఈ విధముగా తెలిపెను:

ఏదైనా పేరులో అల్లాహ్ దాస్యము కాకుండా ఇతరులకు దాస్యమని ఉన్న అది నిషిద్ధము. ఈ విషయంలో మత గురువుల ఏకాభిప్రాయము కలదు. ఉదాహరణకు అబ్దుల్ అమర్, అబ్దుల్ కాబా, అబ్దుల్ ముత్తలిబ్ అటువంటి పేరు కాదు (దీని అర్థము బానిస అని వచ్చును, దాసుని పరిగణనలోకి రాదు).

దీని విశ్లేషణలో హజరత్ ఇబ్నె అబ్బాస్ (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా తెలిపారు: "హవ్వా (అలైహిస్సలాం) గర్భవతి అయినప్పుడు, షైతాను వారి వద్దకు వచ్చి, నేను మిమ్ములను స్వర్గము నుండి బయటకు తీయించాను. మీరు నా మాట వినండి, లేకపోతే నీ గర్భములో ఉన్న శిశువునకు రెండు కొమ్ములు కల్పిస్తాను. ఆ శిశువు నీ గర్భమును చీల్చి బయటకు వచ్చును. మిమ్ములను

అనేక విధాలుగా కష్టపెట్టును, అందుచే మీరు నా మాట విని మీకు కాబోయే సంతానాన్ని అబ్దుల్ హారిస్ అని నామకరణము చేయండి'' అని వారిని భయ పెట్టెను. కాని ఆదం, హవ్వ (అలైహిస్సలాం) అతని మాటలను ఖాతరు చేయలేదు. వారికి ఒక చచ్చిన శిశువు పుట్టెను. మరల గర్భవతి అయినప్పుడు షైతాన్ వచ్చి మరల అదే విధముగా బెదిరించెను. ఈసారి వారి మనస్సును సంతానముపై ప్రేమ ఆవరించింది. వారు తమ బిడ్డకు ''అబ్దుల్ హారిస్'' అని పేరు పెట్టారు. ''వారు అల్లాహ్ ప్రసాదించిన సంతానముపై షిర్క్‌కు పాల్పడిరి అన్న మాటకు భావం ఇదే. (దీనిని ఇబ్నె అబీహాతిమ్ నిజమైన ఆధారముతో హజరత్ ఖతాదా రహమతుల్లా అలైహి ద్వారా పొందుపరచెను). ఆయన ఈ వాక్యము గురించి ఇలా వివరించెను: ''ఆదం, హవ్వాలు షైతాన్ మాటలను మన్నించిరి, కాని షైతాన్ను ప్రార్థించలేదు మరియు ఇబ్నె అబీహాతిమ్ సహీసనద్‌తో ముజాహిద్ (రహ్మా) యొక్క విశ్లేషణ ఈ విధముగా తెలిపెను: వారి సంతానము ఒక వేళ మానవుడి రూపమేమో అని భయపడిరి.'' హజరత్ హసన్ బసరీ, సయీద్ (రహ్మాతుల్లాఅలై) కూడా ఇటువంటి విశ్లేషణలు తెలిపిరి.

1) అల్లాహ్‌కు తప్ప ఇతరులకు దాస్యము కలుగు ప్రతి నామము నిషేధించ బడినది.

2) వాక్యము (7:190) భావము (దానిలో బహుదైవారాధనకు తావు కల్పించు పేర్లు నిషేధించబడినవి)

3) హదీసులో నామకరణములో గల షిర్క్ పదాలు తెల్పెను. కాని ప్రార్థనా రాధనలలో కాదు.

4) ఎవరికైనా చక్కని ఆరోగ్యవంతులైన సంతానము కలుగుట అల్లాహ్ ప్రసాదమే.

5) విధేయత చూపు భాగస్వామ్యమునకు, ప్రార్థనలు చేయుటకు మధ్య వ్యత్యాసమును మతపండితులు తెలిపిరి.